విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం శ్రీ సత్యసాయి 5
ఆదివారం 10 ఆగష్టు 2025

# అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపల హంద్రీనీవా కాలువని రెండింతల సామర్థ్యానికి పెంచాం

ఉరవకొండ, ఆగష్టు 9 (అనంత ప్రభ)
తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపల హంద్రీనీవా కాలువని రెండింతల సామర్థ్యానికి పెంచామని రాష్ట్ర ఆర్థిక %ఒ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శుక్రవారం వజ్రకరూరు మండలం శ్రీరామనగర్ మజారా పదవ వార్డు (బొడిసానిపల్లి) గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి, నాగప్రతిష్ట, ధ్వజస్తంభ శిఖర మరియు గ్రామశిల ప్రతిష్ట మరియు శ్రీరామనగర్ కాలనీ ప్రారంభోత్సవ కార్యక్రమంలోన్ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు.

– ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఈ శుభ కార్యక్రమంలో పాలుపంచుకోవడం చాలా సంతోషం అన్నారు. శ్రీ ఆంజనేయ స్వామి గుడి ప్రారంభోత్సవం మరియు కొత్తగా ఒక గ్రామం 40 ఏళ్లు నివసించేలా ఏర్పాటు చేసుకోవడం ఆనందకరమన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో ఏ అభివృద్ధి కార్యక్రమం జరిగినా అందులో పాలు పంచుకోవడం తనకెంతో సంతోషమని, 1994 నుంచి ఇప్పటివరకు రాజకీయ అభివృద్ధిలో, ప్రతి దశలో ప్రజలంతా నన్ను ఆశీర్వదిస్తూ వచ్చారన్నారు. రాజకీయ ఎదుగుదలలో ఇంతటి మహోన్నత స్థాయికి తీసుకురావడానికి సహకరించిన నాయకులకు, ఉరవకొండ నియోజకవర్గం ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి మొదటి కూలీగానే పని చేస్తానని తాను ఎప్పుడూ చెబుతూ ఉంటానని, సమస్యలను పరిష్కారం చేయాలంటే నాపై ఉన్న నమ్మకం ఏ మాత్రం వమ్ము కానీయకుండా, మీ అందరి ఆశలు, ఆకాంక్షల్ని తీర్చడానికి భగవంతుడు శక్తి ఇచ్చిన మేరకు తాను పనిచేస్తానన్నారు. మనుషులకు చేపలు తెచ్చి పెట్టడం కాదు.. చేపలు పట్టడం నేర్పించమని కార్ల్ మార్క్స్ చెప్పారని, మనుషులను వారి కాళ్లపై



వాళ్లు నిలబడేలా చేయాలన్నారు. 2019 ఎన్నికలకు ముందు మాజీ ముఖ్యమంత్రి జగన్ ఉరవకొండకి వచ్చి అధికారంలోకి వస్తే మూడు నెలల్లో హంద్రీనీవా పనులు ప్రారంభిస్తామని చెప్పారని, అయితే ఐదేళ్లలో ఒక గంప మన్ను తీయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది లోపల ఆరు మోటర్ల నుంచి 12 మోటర్లకు వాడుకునేలా కాలువని రెండింతల సామర్థ్యానికి తీసుకువెళ్లడం జరిగిందని, అది తమ ప్రభుత్వానికి ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధి పట్ల ఉన్న చిత్తశుద్ధి అన్నారు. తాను ఎక్కడ ఉన్న తన మనసు ఇక్కడే ఉంటుందని, నియోజకవర్గ అభివృద్ధిలో పాలుపంచుకుంటానన్నారు. ఈరోజు హంద్రీనీవా మెయిన్ కెనాల్ ని పూర్తి చేశామని, తర్వాత పిల్ల కాలువలకు వెళతామని, రోడ్లు వేస్తున్నామని, స్కూల్ భవనాలను రూపుదిద్దే ప్రయత్నం చేస్తున్నామని, చెప్పినట్టుగానే ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం ఇచ్చామని, పెన్షన్లను 4,000 చేశామన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేయడంలో రూపాయి ఎలా తీసుకురావాలి, ఎలా ఖర్చు పెట్టాలో నేర్పించే మహిళలే తనకు స్ఫూర్తి అని అన్నారు. 10 లక్షల కోట్ల అప్పు ఉండి, లక్ష కోట్ల బిల్లులున్నా ఉన్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పెన్షన్ల పెంపు పథకాలన్నీ అమలు చేస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తాము ప్రజల కోసమే కష్టమైన పని చేస్తున్నామన్నారు. ప్రజలు, రైతుల జీవితాల్లో వెలుగు రావాలని హంద్రీనీవా కాలువని వెడల్పు చేశామని, తాను వస్తూ కాలవలో నీళు చూస్తే సంతోషం వేసిందన్నారు. గతంలో అభివృద్ధి పనులు చేయలేదని, గతానికంటే రెండింతలు సంక్షేమాన్ని అమలు చేస్తున్నామన్నారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనునిత్యం చెబుతున్నారని, అందుకు అనుగుణంగా భవిష్యత్తు కోసం, రేపటి తరం కోసం తాము కష్టపడి పని చేస్తున్నామన్నారు. రైతులు, మహిళల జీవితాల్లో మార్పు రావాలని లక్ష్యంగా కృషి చేస్తున్నామని, చెప్పినటువంటి మాటను ఎంత కష్టమైనా నిలబెట్టుకుంటామన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో అభివృద్ధిని ఇప్పటికే పరుగులు పెట్టిస్తున్నామన్నారు. గత ఐదేళ్లలో ఉరవకొండ పట్టణంలో 15 రోజులకు ఒకసారి నీళ్లు ఇచ్చేవారని, తమ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం కాలంలోనే, నూరు రోజుల్లోనే తాము పని చేసి రోజు విడిచి రోజు ఉరవకొండ పట్టణంలో నీరు వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గం అభివృద్ధిని మరింత ముందుకు తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్, పిసి ప్యాపిలి నాగేంద్ర టిడిపి నాయకులు పాల్గొన్నారు

## ఈ నెల 25,26 తేదీల్లో కడప లో జరిగే రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు జయప్రదం చేయండి.

ఉరవకొండ, ఆగష్టు 9 (అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణం లో ఏఐఎఫ్ డిఎస్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు ఈ నెల 25 26 తేదీలలో కడప జిల్లా లో నిర్వహించడం జరుగుతుంది. ఈ శిక్షణా తరగతులకు సంబంధించిన కరపత్రాలను ఈరోజు ఉరవకొండ పట్టణంలో ఏఐఎఫ్ డిఎస్ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎఫ్ డిఎస్ అనంతపురం జిల్లా అధ్యక్షుడు నందు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన ఈ రాజకీయ శిక్షణ తరగతులలో విద్యార్థులను సైదాంతికంగా తయారు చేసేందుకు ఈ రాజకీయ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని పేర్కొన్నారు. విద్యను పూర్తిగా కాషాయకరణ చేసే పద్ధతుల్లో బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని దేశ స్వతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుల చరిత్రను తీసివేసి,,బ్రిటిష్ వారికి తత్తుగా పనిచేసిన వారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడానికి ఏఐఎఫ్ డిఎస్ ఖండిస్తున్నామన్నారు.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా విచ్చిన్నం చేస్తుందన్నారు మేము అధికారంలోకి వస్తే విద్యార్థులు కవి చేస్తా మీవి చేస్తామని కళ్ళు బుల్లి మాటలు చెప్పి గద్దెనెక్కి ఎనిమిది నెలలు గడుస్తున్నా విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని మండిపడ్డారు..




డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులు మరియు కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులు 10 లక్షలకు పైగా వారి సర్టిఫికెట్లు రాక ఉద్యోగాలకు వెళ్లలేక ఉంటా ఉన్నారు రాష్ట్రవ్యాప్తంగా 3580 కోట్లు పెండింగ్లో ఉంటే సంక్రాంతి కానుకగా 788 కోట్లు మాత్రమే ప్రకటిస్తే మిగతా డబ్బులు ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు అదేవిధంగా రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులలో సుదీర్ఘంగా రెండు రోజులపాటు చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ శిక్షణ తరగతులకు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ డిఎస్ మండల నాయకులు తరుణ్ వంశీ మధు శివ కృష్ణ, సూర్య, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## సింగనమల క్రాస్ లో శ్రావణ శనివారం అన్నదాన కార్యక్రమం

శింగనమల, ఆగష్టు 9 (అనంత ప్రభ)
మూడవ శ్రావణ శనివారం సందర్భంగా శ్రీ ఋషి శృంగ మహాముని శింగనమల చెరువు నిర్మాత శ్రీ రంగరాయ వారి పేరు మీద ప్రతి శనివారము అన్నదాన కార్యక్రమము శింగనమల క్రాస్ లో నిర్వహిస్తున్నట్లు %ు%. రాంచరణ్ యాదవ్ తెలిపారు
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శింగనమల క్రాస్ లో శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల వారి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. అలాగే పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు ప్రతి శనివారము అన్నదాన కార్యక్రమానికి కూరగాయలు అందజేస్తున్న గోవిందరాయన పేట ఆది కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ శనివారం అన్నదాన దాతలు నగేష్ సి ముత్యాలు,ఆదినారాయణ, చాకలి మునీంద్ర వారి ఆధ్వర్యంలోఅన్నదాన కార్యక్రమం జరిగాయి అన్నదాన కార్యక్రమానికి సహకరించిన వారు పెద్దన్న నరేష్ పెద్ద వెంకటప్ప,శంకర,





గంగరాజు గురు స్వామి, జై రాముడు, పత్ర ప్రసాదు , మోహన, వెంకట్ రాముడు ఋశింగమయ్య, తోట నారాయణస్వామి,నల్లప్ప ఎర్రప్ప, ఎర్రి స్వామి, ఆదిరెడ్డి, ఆదినారాయణ, నాగలాపురం శేష,వడ్డే బాలన్న , రాజు,రైతులు స్వామివారి భక్తులు ప్రజలు పాల్గొన్నారు

## రాఖీ పౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం, ఆగష్టు 9 (అనంత ప్రభ)
అనంతపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఉదయం రక్ష బంధన్ కార్యక్రమం లో తెలుగు తమ్ములు మరియు మహిళా అధ్యక్షులు అభిమానులు సంఘాలతో పండుగా వాతావరణం నెలకొంది.కూటమి యమ్.యల్.ఏ.దగ్గుపాటి పత్రిక సమావేశంలో మాట్లాడుతూ
నా విజయంలో మహిళల పాత్ర చాలా కీలకంగా ఉందని వారు ఎంతో చైతన్యం ఓటు వేసి నన్ని గెలిపించారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ నాలుగేళ్లలో వారికి అన్ని విధాలుగా మేలు చేసే విధంగా పని చేస్తానని రక్షా బంధన్ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో శనివారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యేకు రాఖీ కట్టేందుకు మహిళలు పెద్ద ఎత్తున తరలిరావడంతో సందడి వాతావరణం కనిపించింది. ముందుగా ఎమ్మెల్యే నివాసంలో తన సోదరీమణులు ప్రతిమ, నిత్యలు రాఖీలు కట్టి, స్వీట్ తినిపించి అనంతరం ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేకు బ్రహ్మకుమారీలు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించారు. తెలుగు మహిళలు భారీగా తరలివచ్చి ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి అందరితో ఆప్యాయంగా మాట్లాడుతూ



పలు అంశాల గురించి చర్చించారు. ఈసందర్భంగా ఆయన అర్బన్ నియోజకవర్గంలోని మహిళలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. గడిచిన ఎన్నికల్లో మహిళలు నన్ని దీవించి భారీ మెజార్టీతో గెలిపించారని.. వారికి రుణపడి ఉన్నానన్నారు. వారికి ఏ కష్టం ఉన్నా ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. అర్బన్ నియోజకవర్గంలో మహిళల భద్రత,%ఎ% ప్రశాంత వాతావరణం చాలా ముఖ్యమన్నారు. దీనికి అనుగుణంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో వారికి మేలు చేసే విధంగా పని చేస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు

## చేనేత ఐక్య కులాల వివాహ వేదిక సమావేశం

అనంతపురం, ఆగష్టు 9 (అనంత ప్రభ)
చేనేత ఐక్య కులాల వివాహ వేదిక సమావేశం ,శ్రీ అంపావతి కృష్ణమూర్తి గారి ఆధ్వర్యంలో దేవాంగ,తొగట,పద్మశాలి, కుర్ని సాలె , సకుళ సాలె,వారందరూ కలసి వివాహ వేదికనుఏర్పాటు చేసుకోవడం జరిగినది. ఈ వివాహ వేదికకు హాజరైన సభ్యులందరూ ఏ ఉప కులాలలైన వివాహాలు చేసుకోవడానికి,
ఇవ్వడానికి,అంగీకారం తెలుపుతూ, వధూ వరులు,రిజిస్టర్ చేసుకోవడం జరిగినది. ఇలాగే మన కుటుంబాలన్నీ కలసి ఐకమత్యముగా, వివాహ సమస్యలు గాని , ఇతర సామాజిక సమస్యలు గాని చర్చించి నిర్ణయం తీసుకుందామని, ప్రసంగించారు. సమావేశానికి హాజరైన కుల బాంధవులందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటూ మన ఉపకులాలలో వివాహములు చేసుకోవడం ద్వారా చేనేత కులాలన్నీ ఐక్యం కావడానికి ఎంతో దోహద పడుతుంది. సమావేశానికి హాజరైన సభ్యులందరూ వధూవరుల పరిచయ వేదిక. కార్యక్రమంలో పాల్గొన్నారు.కర్ణాటక రాష్ట్రం, బెంగళూరు నుండి విచ్చేసిన, కర్ణాటక రాజ్య నేకార ఒక్కూట (కర్ణాటక రాష్ట్ర చేనేత కుటమి) మహిళా విభాగ డైరెక్టర్ శ్రీ మతి కవిత కిరణ్ ఏగ్బోటే గారు,అర్హులైన కర్ణాటక రాష్ట్ర, చేనేత కార్మికులకు, ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలు,




ప్రయోజనాల కోసం, మరియు అన్ని చేనేత కులాల జనాభా సేకరణ కోసం, చేనేత ఉప కులాల సంఘటితం కొరకు పనిచేయు చేయున్నామని ప్రసంగించారు.నేతన్నల సంఘటితం,అభివృద్ధి, సంక్షేమం, గురించి వక్తలు,నేషనల్ హ్యాండ్లూమ్ %ఒ% టెక్స్టైల్ వెల్ఫేర్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ ఎం.వి.రమణ,దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ అంపావతి కృష్ణ మూర్తి గారు, శ్రీ జొన్నా నాగభూషణం గారు, కన్వీనర్ ,డాక్టర్. చిల్లాళె కృష్ణ మోహన్ , కార్యదర్శి,శ్రీ గొంట్టుముక్కల సాయి ప్రసాద్ , సహాయ కార్యదర్శి,ప్రసంగించారు.సమావేశంలో, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత కులాల సభ్యులు పాల్గొన్నారు.....జై నేతన్న....జై జై చేనేత.అంటూ పత్రిక ముంఖంగారమణ తెలిపారు

AP 4PG 10 08 2025 SUNDY qxp_Layout 1 10-08-2025 06:18 AM Page 2



## తోబుట్టువుల ఆత్మీయ బంధానికి ప్రతీక రాఖీ పండుగ



యాడికి, ఆగష్టు 9 (అనంత ప్రభ)
తోబుట్టువుల ఆత్మీయ బంధానికి ప్రతీక రాఖీ పండుగ ఒకరి క్షేమాన్ని మరొకరు కోరుకుంటూ కుటుంబం బంధాలను మరింత బలపరుస్తూ రాఖీ వేడుకలను యాడికి మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అనురాగం అనుబంధం ఆత్మవిశ్వాసం అన్ని సమ-పాళ్లల్లో కలిసిన బంధమే రక్తసంబంధం కలిసిమెలిసి పెరిగిన అల్లరి చేస్తూ గడిపిన కష్టాల్లో తోడుగా నిలిచిన సోదర సోదరీమణుల ప్రేమ ఎప్పుడు త్యాగాన్ని కోరుకుంటుంది. మండల కేంద్రంలోని విశ్రాంత ఉపాధ్యాయురాలు కుండా చౌడమ్మ 76 సంవత్సరాల వయసులో కూడా తన తమ్ముడు లింగం చంద్రశే-ఖర్ మీద ప్రేమతో రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని అతని స్వగృహం వద్దకు వెళ్లి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆశీర్వదిస్తూ, ఎల్లవేళలా అండగా రక్షణగా ఉండాలని తెలిపారు.

## అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు




యాడికి, ఆగష్టు 9 (అనంత ప్రభ)
యాడికి మండలంలోని రాయల చెరువు గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వల్లప కుల్లాయి స్వామి అనే వ్యక్తిని పట్టుకొని అరెస్ట్ చేసి పది మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెంకటరమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యాడికి మండల పరిధిలో ఎవరైనా పేకాట ఆడిన వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల గురించి గానీ, గొడవల గురించి గానీ సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 గాని, యాడికి పోలీసు వారికి గాని తెలియజేయాలన్నారు

## శ్రీ వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు



యాడికి, ఆగష్టు 9 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రావణ పౌర్ణమి సందర్భంగా శనివారం శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని 11 మంది ఆర్యవైశ్య దంపతుల చేతుల మీదుగా శాస్త్రోపవేతంగా దత్తు స్వామి, యాడికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ వాసవి మాత కి జై శ్రీ రమా సత్యనారాయణ స్వామికి జై అనే నినాదాలతో ఆలయ ప్రాంగణమంతా మారుమోగింది. పూజాది కార్యక్రమాల అనంతరం భక్తులందరికీ ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## కొండలు గుట్టలు తొలగించి సుందరంగా తయారవుతున్న రహదారి




ఉరవకొండ, ఆగష్టు 9 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల... మేరకు హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ నిర్మాణ బృందం వారు.... బోధపాటి గోవిందప్ప, కొర్రపాటి మల్లికార్జున, కళ్యాల గురు ప్రసాద్, ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం(కొండ) మీదకు రహదారి నిర్మాణం కొరకు ప్రారంభించిన పనులను 10 వ రోజు ఆదివారం సాయంత్రం పర్యవేక్షించారు, కొండలు గుట్టలు తొలగించడంతో రహదారి సుందరంగా కనిపిస్తుంది.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వార్డు మెంబర్లు, టిడిపి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.




## బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించిన వైసిపి నాయకులు





యాడికి, ఆగష్టు 9 (అనంత ప్రభ)
తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు యాడికి వైసిపి మండల కన్వీనర్ సంజీవ రాయుడు ఆధ్వర్యంలో తూట్రాళ్లపల్లి గ్రామంలో మరియు యాడికి మండల వైసీపీ సీనియర్ నాయకుడు బాల రమేష్ బాబు ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పలు కాలనీలో వైసీపీ నాయకులు బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి, ముత్యాల్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నారాయణరెడ్డి, నారాయణస్వామి, రామాంజనేయులు, వెంకటేష్, శేఖర్, గుర్రప్ప, తిరుపాలు, మరియు కోడూరు వెంకట రంగారెడ్డి, సుద్దల రామకృష్ణ, కల్లమడి కరుణాకర్, బోయ కార్తీక్, బోయ కాసు తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రాఖీ పౌర్ణమి పర్వదిన సందర్భంగా సోదర ఆత్మీయ బంధానికి ప్రతీక రాఖి



ఆత్మకూరు, ఆగష్టు 9 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం శాసనసభ్యురాలు పరిటాల స-ునీతమ్మ అనంతపురంలోని తన స్వగృహంలో శ్రావణ పౌర్ణమికి రాఖీ పౌర్ణమి వేడుకను ఘనంగా జరుపుకున్నారు. మాజీ మంత్రి పోరాటాల యోధుడు దివంగత నేత పరిటాల రవీంద్ర స్మరించుకుంటూ ఆమె రాఖీ పౌర్ణమి ని అత్యంత వైభవంగా జరుపుకున్నారు. రాఖీ పౌర్ణమి వేడుకకు ప్రతీకగా రాప్తాడు పార్లమెంట్ అధికార ప్రతినిధి మాజీ సర్పంచ్ శశాంక్ చౌదరికి శనివారం రోజున రాఖీ కట్టి తల్లి,కొడుకుల సమాబావ బంధాన్ని కల్మషం, తారతమ్యం లేని ఆప్యాయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ నవీన జీవన విధానం భారత దేశ సంప్రదాయం లో ఎంతో అధునాతనంగా ఉన్న తల్లి కొడుకుల , అన్నా, తమ్ముళ్ల అక్కాచెల్లెళ్ల అనురాగ బంధానికి జీవితాంతం తరిగిపోని ఆప్యాయత బంధానికి ప్రతీక రాఖి పండుగను జరుపుకుంటామని తరాలు మారిన కల్మషం లేని తల్లి కొడుకుల, సోదర,సోదరి అనుబంధాలకు ప్రతి క రక్షక బంధన్ ఆమె అన్నారు.

## గిరిజన భవనంలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకలు".



అనంతపురం, ఆగష్టు 9 (అనంత ప్రభ)
అనంతపురం పాతఊరు గిరిజన భవనంలో జరిగినటువంటి ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి నన్ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించి వె-ుమెంటో ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సన్మానించిన గిరిజన సంక్షేమ అధికారులు గిరిజన సంఘ నాయకులు
ఈ సందర్భంగా సాకే వీరాంజనేయులు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్నటువంటి పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అధికారులు స్పందించి ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్డీవో గారు, డిఆర్ఓ గారు, ఎమ్మార్వో గారు, ఆర్ఓ గారు, గిరిజన సంఘ నాయకులు,పెద్ద ఎత్తున ఎరుకులకులస్తులు, లంబాడి కులస్తులు, మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.సాకే వీరాంజనే-యులు" తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి" ఆంధ్రప్రదేశ్ ఎరుకుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు.

## ఘనంగా అల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ 35 వ ఆవిర్భవ దినోత్సవం.




ఉరవకొండ, ఆగష్టు 9 (అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణం లో ఉన్న ఎస్సీ బాలురా వసతి గృహంలో శనివారం అల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ 35 వ ఆవిర్భవ దినోత్సవం. నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఉరవకొండ నియోజకవర్గం కన్వీనర్ భీమేష్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా భీమేష్ మాట్లాడుతూ....
ఏఐఎస్ఎఅనేది ఒక విప్లవాత్మక విద్యార్థి ఉద్యమం, ఇది "ఒక నూతన భారతదేశం మరియు ఒక నూతన ప్రపంచం" అనే నినాదంతో దేశవ్యాప్తంగా క్యాంపస్‌లలో దృఢంగా నిలుస్తుంది. 09 ఆగస్టు 1990లో ఏఐఎస్ఏ స్థాపన అనేది విప్లవాత్మక మరియు ప్రజాస్వామ్య విద్యార్థి ఉద్యమానికి ఒక వేదికగా ఏర్పడింది. ప్రారంభం నుండి ఇది కుమావున్ విశ్వవిద్యాలయం, అలహాబాద్ విశ్వవిద్యాలయం మరియు లోని మత రాజకీయాలను ఓడించింది. మరియు జే ఎన్ యు,డిల్లీ లో విద్యార్థి సంఘం ఎన్నికలలో అనేక సంవత్సరాలుగా విప్లవాత్మక ఎర్ర జెండాతో ముందుకు సాగుతుంది. విద్యార్థుల హక్కుల కోసం మరియు ప్రజాస్వామ్య సమస్యల పోరాటాలలో ముందంజలో ఉంది. మొదటి వ్యవస్థాపక సమావేశం ఆగస్టు 9న క్రాంతి దివస్, అలహాబాద్‌లో జరిగింది, ఇప్పటికీ తన 11 వ మహాసభలను విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉరవకొండ మండల అధ్యక్ష కార్యదర్శులు హరి నాయక్, వినయ్ లోపల మండల ఉపాధ్యక్షులు ఈశ్వర్,సహాయ కార్యదర్శి మంజు నాథ్, కమిటీ సభ్యులు విజయ్, వంశీ, సూరి, సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బివైసీపీ యువనేత వై.ప్రణయ్ రెడ్డి వివాహ మహోత్సవంకు ఉరవకొండలో పలువురికిఆహ్వానం



ఉరవకొండ, ఆగష్టు 9 (అనంత ప్రభ)
అనంతపూర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీ 80 ఫీట్ రోడ్డు ప్రక్కనున్న ఇంద్రప్రస్త జిఎంఆర్ గ్రౌండ్స్ నందు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే,వై-యస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వై.విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు రాయలసీమ వైసిపి యువజన విభాగ అధ్యక్షుడు వై.ప్రణయ్ రెడ్డి వివాహం ఈనెల 14వ తేదీ అనంతపురంలో జరుగు వివాహా మహోత్సవానికి రావాలని ఉరవకొండ పట్టణంలోని డ్రైవర్ కాలనీ, లక్ష్మీ నరసింహ కాలనీ, సాయి నగర్, ఇంటింటికి తిరిగి ఆహ్వాన పత్రికలు అందజేసిన ఉరవకొండవైసీపీ నాయకులు.ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే విశ్వ మరియు తనయుడు వై.ప్రణయ్ రెడ్డికి సమయ భావం లేనందున,వారి ఆదేశాల మేరకు ప్రతి గడుపుకు వెళ్లి,పెళ్లి ఆహ్వాన పత్రికలు అందజేశారు.మాజీ ఎమ్మెల్యే విశ్వ మరియు యువనేత వై.ప్రణయ్ రెడ్డి పిలుపుగా భావించి వివాహ మహోత్సవానికి హాజరై,కొత్తజంటను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్ గౌడ్, వైఎస్ఆర్సిపి నాయకులు జోగి వెంకటేశులు, బసవరాజు, ఏసీ ఎర్ర స్వామి, తదితరులు పెళ్లి పత్రిక అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నారు

## యువనేత ప్రణయ్ రెడ్డి పెళ్లి పత్రికలను పంపిణీ చేస్తున్న వైఎస్ఆర్ యూత్



కూడేరు, ఆగష్టు 9 (అనంత ప్రభ)
కుడేరు మండల పరిధిలోనే జయపురం గ్రామంలో శనివారం రోజున వైసిపి యూత్ నాయకులు ప్రణయ్ రెడ్డి వివాహ శుభలేఖలు ఇల్లు,ఇల్లు తిరుగుతూ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో వైసీపీ యువత్ నాయకులు ఏస్. శివ, జి.మల్లికార్జున, హెచ్ .మారుతి,మధు,పి. మరిస్వామి, కురువ శివ తదితరులు పాల్గొన్నారు.

## తన సోదరులకు రాఖీ కట్టిన ఎమ్మెల్యే పరిటాల సునీత



అనంతపురం, ఆగష్టు 9 (అనంత ప్రభ)
అనంతపురంలోని తన నివాసంలో కుటుంబసభ్యులతో కలిసి రాఖీ పౌర్ణమి ఘనంగా జరుపుకున్నారు. సోదరులు ధర్మవరపు బాలాజీ, మురళీ, కిరణ్, రాజా తదితరులకు ఎమ్మెల్యే సునీత రాఖీలు కట్టారు. మిఠాయిలు తనిపించి తన ప్రేమను చాటుకున్నారు. సోదరులు ఎమ్మెల్యే సునీత పాదాలకు నమస్కారం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే కార్యాలయ సిబ్బంది, గన్ మెన్లకు రాఖీ కట్టారు. మాస్టర్ పరిటాల రవీంద్రకు సోదరీమణులు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు, పరిటాల అభిమానులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వీరంతా ఒక ఎమ్మెల్యేగానే కాకుండా సోదరిగా భావించి ప్రతి క్షణం నా వెంట నడుస్తుంటారన్నారు. రాజకీయాల్లోకి ఇంత ధైర్యంగా నిలబడ్డానంటే ప్రజాభిమానంతో పాటు ఇలాంటి సోదరుల సహకారమే-నన్నారు. ప్రతి ఇంట్లో మహిళకు రక్షణగా ఒక సోదరుడు ఉండటం అదృష్టమన్నారు. రాష్ట్రంలో ప్రతి ఆడబిడ్డ సంరక్షణ, సంక్షేమం కోసం కూటమి ఆధ్వర్యంలోని ఈ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే సునీత అన్నారు...

## బాల త్రిపుర సుందరి దేవి ఆలయంలో ప్రత్యేక



ఉరవకొండ, ఆగష్టు 9 (అనంత ప్రభ)
మండల కేంద్రంలో ని బ్రాహ్మణ వీధిలో ఉన్న బాల త్రిపురసుందరి దేవి ఆలయంలో శ్రవణ మాస శనివారం పౌర్ణమి సందర్భంగా అమ్మ వారి ఆలయం లో పురోహితులు చక్రాల దత్తాత్రేయ శర్మ గారి ఆధ్వర్యం లో ఉదయం నుంచి రాత్రి వరకు అమ్మవారికి పూజలు సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు బెంగుళూరు నుంచి ఐటీ ఉద్యోగులు 10 మంది గ్రామస్తులు వచ్చి అమ్మవారి పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు .అనంతరం తీర్థ ప్రసాదాలు అందించి లోక కళ్యాణార్థం పౌర్ణమి రోజున ప్రత్యేక పూజలు సత్యనారాయణ స్వా మి వ్రతం నిర్వహించారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పల్లకి సేవ



ఉరవకొండ, ఆగష్టు 9 (అనంత ప్రభ)
జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శనివారం పల్లకి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చి పూజల అభిషేకలు చేయించుకొని మొక్కుబడులు తీర్చుకున్నారు. శ్రావణమాసం మూడో శనివారం కావడంతో భక్తులు ఆలయ ప్రాంగణంలో సందడి ఏర్పడింది.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సాకే రమేష్ బాబు, అర్చకులు ద్వారకనాథ శాస్త్రి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



AP 4PG 10 08 2025 SUNDY qxp_Layout 1 10-08-2025 06:18 AM Page 3



## ఎస్సీ కాలనీలో త్రాగునీటి బోరును వేయించి నీటి సమస్యను తీర్చిన.ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల, ఆగష్టు 9 (అనంత ప్రభ) అనంతపురం జిల్లా: శింగనమల ఎస్సీ కాలనీలో గత కొంతకాలంగా కాలనీవాసులు త్రాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ దృష్టికి తీసుకువెళ్లిన గ్రామస్తులు, టిడిపి నాయకులు... వెంటనే స్పందించి ఎస్సీ కాలనీలో శాశ్వత పరిష్కారం చూపాలని తక్షణమే నూతన బోరు వేసి త్రాగునీటి సమస్య తీర్చాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు... వెంటనే అధికారులు నూతన బోరు వేయించి కాలనీలో త్రాగునీటి సమస్య లేకుండా...ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా నూతన బోరు వేయించడంతో పుష్కలంగా నీళ్లు పడడంతో హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఎమ్మెల్యే చొరవతో త్రాగునీటి సమస్య పరిష్కారం అయిందని ఎస్సీ కాలనీ వాసులకు ఎన్నో ఏళ్ల కల ఫలించినందుకు కాలనీ వాసులు, యువత, సంతోషం, ఆనందంతో వ్యక్తం చేశారు. నూతన బోరును వేయించినందుకు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ , మండల అధికారులకు కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎస్సీ కాలనీ ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఎం ఎస్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చీమల నల్లప్ప ఏకగ్రీవ ఎంపిక

శింగనమల, ఆగష్టు 9 (అనంత ప్రభ) సింగనమల నియోజకవర్గం లో నియోజకవర్గ అధ్యక్షుడుగా నార్పల మండలం బి, పప్పూరు గ్రామానికి చెందిన చీమల నల్లప్ప ఎనలేని సేవలు చేసి పార్టీ అభివృద్ధి కోసం కృషిచేసి అందరి మన్నలను పొంది తక్కువ కాలంలో పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన ఆయన సేవలను గుర్తించిన ఎమ్మెస్ పిఎస్ అనంతపురం జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు కేఎన్ మూర్తి, అనంతపురం జిల్లా అధ్యక్షులు హెచ్ నాగన్న ఉపాధ్యక్షులు సాకే మల్లేష్ అందరి సమక్షంలో చీమల నల్లప్పను అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శిగాఎంపిక చేశామని వారు తెలిపారు అలాగే సింగనమల నియోజకవర్గం అధ్యక్షుడిగా గార్లదిన్నె మండలం మర్తాడు గ్రామానికి చెందిన యేసయ్యను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు వారు తెలిపారు నూతనంగా అనంతపురంజిల్లా ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు చేపట్టిన చీమల నల్లప్ప మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంత బాధ్యత పెట్టిన ఎమ్మెస్ పిఎస్ రాష్ట్ర కమిటీకి ,జిల్లా కమిటీకి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని జిల్లా వ్యాప్తంగా పార్టీ అభివృద్ధి కోసం అందరినీ సమన్వయం చేసుకొని



అహర్నిశలు కృషి చేసి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని వారు తెలిపారు









## వీటిని రాస్తే దోమలు కుట్టవట..



లైట్ కలర్ డ్రెస్సెస్..

మీరు గమనించారా.. డార్క్ కలర్స్ డ్రెస్సెస్ వేసుకుంటే దోమలు ఎక్కువ కుడతాయి. అలా కాకుండా ఉండేందుకు లైట్ కలర్ బట్టలు వేసుకోవాలి.

నిండుగా బట్టలు వేసుకోవడం..

చర్మం కనిపించేలా బట్టలు వేసుకుంటే దోమలు కుడతాయి. అందుకే నిండుగా కవర్ అయ్యేలా బట్టలు వేసుకోండి. దీని వల్ల దోమలు కుట్టకుండా తప్పించుకోవచ్చు.

గాలి వీచే చోట్ల ఉండడం..

గాలికి దోమలు చాలా వరకూ ఉండవు. కాబట్టి, మీరు గాలి ఎక్కువగా ఉండే స్థలంలో ఉండండి. దీంతో దోమలు మిమ్మల్ని ఎక్కువగా కుట్టవు. మీ చుట్టు కూడా ఉండవు.

ఇంటి చుట్టు పక్కల ఉండే చెత్తని క్లీన్ చేయాలి. గడ్డిని తీసేయాలి. ఇందులోనే ఎక్కువగా దోమలు ఉంటాయి. వీటిని క్లీన్ చేయడం వల్ల దోమలు కుట్టకుండా తప్పించుకోవచ్చు.

## పెసరపప్పు - సొరకాయతో క్రిస్పీ దోశె, పిల్లలకు బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్



దోశె, ఇడ్లీ, వడ...ఇవే బ్రేక్ ఫాస్ట్‌లు తిని తిని బోరు కొట్టిందా? అయితే ఇలా పెసర, సొరకాయ దోశెలు వేసుకుని తినండి. కొబ్బరి చట్నీతో ఈ దోశెను తింటే రుచి మామూలుగా ఉండదు. ఆరోగ్యానికి పెసర్లు, సొరకాయ... రెండూ మేలే చేస్తుంది. కాబట్టి వీటిని తినడం వల్ల అంతా ఆరోగ్యమే.

కావాల్సిన పదార్థాలు
పెసర పప్పు – ఒక కప్పు
సొరకాయ ముక్కలు – ఒక కప్పు
బియ్యప్పిండి – ఒక స్పూను
అల్లం ముక్క – చిన్నది
పచ్చిమిర్చి – రెండు
కొత్తిమీర – ఒక కట్ట
నూనె – రెండు టేబుల్ స్పూన్లు
ఉప్పు – రుచికి సరిపడా

తయారీ ఇలా

1. పెసర పప్పు ముందు రోజు రాత్రే నానబెట్టుకోవాలి.
2. ఉదయం మిక్సీలో పెసరపప్పు, అల్లం, పచ్చిమిర్చి వేసి మెత్తగా రుబ్బుకోవాలి.
3. ఆ మిశ్రమం మరీ జారుగా కాకుండా గట్టిగా రుబ్బుకోవాలి.
4. సొరకాయ ముక్కలను కూడా మిక్సీలో వేసి మెత్తగా రుబ్బుకోవాలి.
5. ఆ సొరకాయ పిండిని పెసరపప్పు మిశ్రమంలో కలుపుకోవాలి.
6. అందులో కొత్తిమీర తరుగు, బియ్యప్పిండి, ఉప్పు కలుపుకోవాలి.
7. పిండి మరీ గట్టిగా ఉండే కాస్త నీళ్లు కలుపుకోవచ్చు.
8. స్టవ్ పై పెనం పెట్టి నూనె వేసుకోవాలి. పిండిని దోశెలా వేసుకోవాలి.
9. రెండు వైపులా కాల్చుకుని కొబ్బరి చట్నీతో తింటే ఆ టేస్టే వేరు.

పెసరపప్పు తినడం వల్ల బరువు పెరగరు. కాబట్టి పెసరట్టును తరచూ చేసుకుని తింటే మంచిది. పెసరట్టు తినడం వల్ల త్వరగా పొట్ట నిండిన ఫీలింగ్ వస్తుంది. తద్వారా ఎక్కువ తినకుండా కంట్రోల్ చేసుకోవచ్చు. పెసరపప్పులో పొటాషియం, ఐరన్ అధికంగా ఉంటాయి. అందువల్ల రక్తహీనత సమస్య రాకుండా ఉంటుంది. అంతే కాదు పెసర్లు అధిక రక్తపోటు బారిన పడకుండా కాపాడతాయి. కండరాల తిమ్మిరి, నొప్పులను తగ్గించడంలో ఇవి ముందుంటాయి. వీటిలో మెగ్నీషియం, రాగి, ఫోలేట్, ఫైబర్, విటమిన్ బి6 వంటి ఆవశ్యక పోషకాలు ఉంటాయి.

సొరకాయ తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కాల్షియం, విటమిన్ సి, ఫాస్పరస్, బి కాంప్లెక్స్ అధికంగా ఉంటుంది. సొరకాయ తినడం వల్ల శరీరానికి చలువ చేస్తుంది. కాబట్టి సొరకాయ దోశె వేసవిలో తినడం వల్ల శరీరానికి చల్లదనం వస్తుంది. సొరకాయల్లో పీచు పదార్థం అధికంగా ఉంటుంది. దీన్ని తినడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. ఆయుర్వేదం చెప్పిన ప్రకారం సొరకాయ, పెరుగు కలిపి తింటే ఎంతో ఆరోగ్యం. సొరకాయ తినడం వల్ల శరీరానికి అందే కేలరీలు చాలా తక్కువ. కాబట్టి బరువు పెరుగుతామన్న భయం అవసరం లేదు. మూత్రాశయ ఇన్ఫెక్షన్ సమస్య ఉన్న వారికి సొరకాయ చాలా మేలు చేస్తుంది. ఇది తినడం వల్ల దాహాన్ని తగ్గిస్తుంది.

## పెసరపప్పు - సొరకాయతో క్రిస్పీ దోశె, పిల్లలకు బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్



క్యాబేజీతో చేసే వంటలు చాలా తక్కువ. కూర, వేపుడు, మంచురియా మాత్రమే చేస్తారనుకుంటాం కానీ వాటితో వడలు కూడా చేసుకోవచ్చు. పిల్లలకు, పెద్దలకు నచ్చే స్నాక్ రెసిపీ. ఒకసారి చేసుకుంటే మళ్లీ తినాలనిపిస్తుంది.వీటిని చేయడం పెద్ద కష్టమేం కాదు.

కావాల్సిన పదార్థాలు ,క్యాబేజీ తరుగు - ముప్పావు కప్పు
మినపప్పు - అర కప్పు, కొత్తిమీర తరుగు - పావు కప్పు
పచ్చిమిర్చి - ఒకటి, ఉప్పు -రుచికి సరిపడా
నీళ్లు - తగినన్ని, నూనె - డీప్ ఫ్రై చేయడానికి సరిపడా
పచ్చి బఠానీ - పావు కప్పు, ఉల్లిపాయ - ఒకటి


తయారీ ఇలా

1. మినపప్పు నాలుగ్గంటలు నానబెట్టి రుబ్బుకోవాలి. నీరు ఎక్కువగా వేయకుండా చిక్కగా రుబ్బుకోవాలి.
2. క్యాబేజీ సన్నగా తరుక్కోవాలి. పచ్చి బఠానీలు ఉడకబెట్టాలి.
3. పచ్చిబఠానీలను మెత్తగా చేత్తో నలిపేయాలి.
4. మినపప్పు రుబ్బును గిన్నెలో వేసి అందులో పచ్చిబఠానీల పేస్టు, క్యాబేజీ తరుగు, ఉల్లిపాయల తరుగు, పచ్చిమిర్చి తరుగు వేసి కలపాలి.
5. అందులో ఉప్పు, కొత్తిమీర వేసి బాగా కలపాలి.
6. కళాయిలో నూనె వేసి వేడెక్కనివ్వాలి.
7. రుబ్బును వడల్లా నూనెలో వేయించుకుంటే క్యాబేజీ వడలు రెడీ అయిపోతాయి.
8. నూనెను పీల్చే కాగితంపై వాటిని వేస్తే వడల్లో ఉన్న నూనెను పీల్చేస్తాయి.

క్యాబేజీ ఉపయోగాలు...

క్యాబేజీ వాసన చాలా మందికి నచ్చదు. కానీ అది పోషకాల పుట్ట. ఇందులో కాల్షియం, అయోడిన్, పొటాషియం, సల్ఫర్, ఫాస్పరస్, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి. విటమిన్ల విషయానికి వస్తే ఎ, బి, సి , ఇ, కెతో పాటూ ఫోలిక్ యాసిడ్లు లభిస్తాయి. ఈ కూర తినడం వల్ల బరువు పెరగరు. క్యాలరీలు చాలా తక్కువగా లభిస్తాయి. దీనిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ శక్తి అధికం. క్యాబేజీని తరచూ తినడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది. మహిళలు దీన్ని తినడం రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది. అయితే అధికంగా తింటే మాత్రం సమస్యలు వస్తాయి. ఆడవారిలో థైరాయిడ్ వచ్చే ప్రమాదం ఉంది. అందుకే వారానికి రెండు మూడు సార్లు కన్నా ఎక్కువ తినకూడదు. గుండెజబ్బులు, స్ట్రోక్ వచ్చే అవకాశాన్ని, చర్మ సంబంధిత సమస్యల్ని, అల్సర్లను తగ్గించే లక్షణం ఉంది. దీనిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. దీనితో చేసిన వంటలు తినడం వల్ల రోగనిరోధక వ్యవస్థ మెరుగుపడుతుంది. చైనీయులు క్యాబేజీ రసాన్ని ఔషధాల్లో వాడతారు. పచ్చి క్యాబేజీ రసాన్ని తాగినా ఎంతో మేలు జరుగుతుంది. క్యాబేజీని పచ్చిగా కూడా తినగం, ఫాస్ట్ ఫుడ్‌లలో పచ్చిగానే చల్లుతారు. రైస్‌కు ఇవి ఎంతో రుచిని ఇస్తాయి. ఇక టమోటా వేసి వండే క్యాబేజీ కూర,క్యాబేజీ వేపుడు చాలా రుచిగా ఉంటాయి. పిల్లలకు దీన్ని కనీసం వారానికి రెండు సార్లు పెట్టడం వల్ల చాలా మేలు జరుగుతుంది.

## మటన్ మెత్తగా, త్వరగా ఉడకాలంటే.. ఈ టిప్స్ ఫాలో అవ్వండి..!



అల్లం..

మటన్ ఉడికించేప్పుడు దానిలో అల్లం తురిమి/ అల్లం పేస్ట్ వేయండి. ఇలా చేస్తే.. మటన్ తర్వగా ఉడుకుతుంది. అల్లంలోని ప్రొటియోల్కెటి ఎంజైమ్స్ కారణంగా.. మటన్ మెత్తగా, త్వరగా ఉండుకుతుంది. మటన్ కూరలో సాధారణంగా అల్లంవెల్లుల్లి పేస్ట్ వేస్తూ ఉంటాం. కానీ ముందు అల్లం తురము వేసి మాంసం ఉడికిన తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేయండి.

బొప్పాయి..

మటన్ ఉడికేప్పుడు.. బొప్పాయి ముక్కలు వేసినా త్వరగా, మెత్తగా ఉండుకుతుంది. కుక్కర్‌లో మటన్ ఉడికించేప్పుడు.. పచ్చి బొప్పాయి ముక్క వేసి మూత పెట్టండి. ఇలా చేస్తే మాంసం మెత్తగా ఉడకడమే కాదు, మృదువుగానూ ఉంటుంది. బొప్పాయిలోని పెపైన్ అనే ఎంజైమ్ మాంసంలోని బంధాలు విడిగొడుతుంది. బొప్పాయిలోని ఎంజైమ్స్ మటన్ తొందరగా ఉడకడానికి సహాయపడతాయి. బొప్పాయి ఎక్కువగా వేయవద్దు.. ఇలా చేస్తే క్రరీ టేస్ట్ మారిపోతుంది.

పెరగుతో మారినేట్ చేయండి..

మటన్ వండటానికి ఒక గంట ముందు.. మాంసాన్ని పెరుగులో మారినేట్ చేయండి. ఇలా మాంసాన్ని పెరుగులో గంటసేపు నానబెటితే త్వరగా ఉడుకుతుంది

AP 4PG 10 08 2025 SUNDY qxp_Layout 1 10-08-2025 06:18 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-వైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యురిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభి-ప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com